అశోక్ మూవీస్

పవిత్రబంధం

దర్శకుడు: వి.మధుసూదనరావు   నిర్మాత: టి.గోవిందరాజన్

రచన: ఆరుద్ర   సంగీతం: రాజేశ్వరరావు   ఫొటోగ్రఫీ: కె.ఎస్. రామకృష్ణరావు

నవయుగ



న టీ న టు లు

అక్కినేని నాగేశ్వరరావు	వాణిశ్రీ
పద్మనాభం	కాంచన
కృష్ణంరాజు	గీతాంజలి
వి. నాగయ్య	జి. వరలక్ష్మి

ఇం కా

బాలకృష్ణ, పెరుమాళ్ళు, రావికొండలరావు, ఝాన్సీ, బేబిడాలి, భవాని, చలపతిరావు, ఏడిద నాగేశ్వరరావు, కాకరాల, కోళ్ల సత్యం, డా॥ శివరామకృష్ణయ్య, భూసారపు, ఎ. ఎల్. నారాయణ, వేళంగి.

వెల : 10 పైసలు విడుదల : నవయుగ

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్.

కథా సంగ్రహం:

అరుణ చిలకలపూడి జమీందారుగారి గారాబుపట్టి. జమీందారు భార్యా విహీనుడు. అరుణ ఆనందమే ఆయన జీవితానికి వెలుగు. శేఖరు జమీందారుగారి చెల్లెలి కుమారుడు. మూర్ఖుడూ మొండీ. జమీ మీద ఆశ వున్నవాడూ అయిన శేఖర్‌కి అరుణ మీదకంటె ఆమెకు కైవసం కానున్న ఆస్తిమీద కోర్కె ఎక్కువ. శేఖర్‌ని తన అల్లునిగా చేసుకుంటానని కనుమూసిన తన సోదరికి వాగ్దానం చేశారు జమీందారుగారు. అరుణ అందకత్తె. చలాకీ అయిన పిల్ల. ఇంటిదగ్గిర కట్టడి ంఅటే ముఖంమొత్తింది. ఎలాగైనా స్వేచ్ఛగా హాయిగా తిరగాలని కలలు కంటూ ఎప్పటికప్పుడు విఫలు రాలౌతుంది—శేఖర్ జాగ్రత్తవల్ల. శేఖర్ జమీపనులు చూసుకొనేందుకు పైవూరు వెళ్ళిన అదనుచూసి అరుణ ఇల్లు విడిచి బయటపడింది. ఆనందంగా, హాయిగా తిరిగి సాయంత్రానికి అలసి సొలసి వూరు పొలిమేర కవతల పాతబస్సు యింటిలో తలదాచుకుంది. ఈ బస్సు ఇల్లు అధికారి అశోక్ బి. ఏ. ఈ నిరుద్యోగ ప్రపంచంలో ఉద్యోగం కోసం అలమటించిపోతున్న ఒక ఉత్సాహవంతుడైన యువకుడు. ఆ పగలంతా ఉద్యోగాన్వేషణలో అలసి సొలసి చీకటి పడుతూండగా అడ్రెస్సు లాండ్రీలో ఇచ్చి, ఇల్లు చేరుకున్నాడు. అతనికి ఎదురెంపి అరుణ. అనాధనని చెప్పింది. ఇద్దరు అనాధలూ హాయిగా గడిపే సమయంలో అశోక్‌కి అరుణ ఎవరైనదీ తెలిసింది. తక్షణం ఆమెకి చెప్పకుండా తీసుకువెళ్ళి వాళ్ళింట ఒప్పగించాడు. బహుమానం ప్రకటించిన మొత్తానికి ఆశపడీ ప్రేమను ద్రోహం చేశావని తిట్టింది అరుణ. ఆమె తిట్లు పట్టించుకోకుండా బయటికి నడిచాడు అశోక్. లారీ ప్రమాదంలో చిక్కుకున్నాడు. హాస్పిటల్ పాలైనాడు. జమీందారుగారు గుండెపోటుతో మరణించేముందు వీలునామా మార్చి అన్నిహక్కులూ అరుణకు రాశారు. ఇది కన్నెర్ర అయింది శేఖర్‌కి. అశోక్‌ని అర్థం చేసుకుని అరుణ అతనికోసం అన్వేషణ ప్రారంభించింది.

అశోక్ ఏడి! జ్ఞాపకశక్తిని కోల్పోయి దిక్కుతెలియక ఎటుతోస్తే అటు నడుస్తూ రామాపురం చేరుతాడు. రామాపురం పొలిమేరల అట్లతద్ది సరదాలో వూయిలమీద నుంచి పడిన రాణీని రక్షించి యింటికి తీసుకు వెడతాడు. అక్కడివారి ఆదరణకి పాత్రుడై రాణీకి హృదయాధినాధు

డౌతాడు. రాణీ 'నువ్వు రాజావి' అంటూ ఛాతిమీద పచ్చ పొడిచి పేరు నిశ్చయించింది. రాజా రాణి అన్యోన్య దాంపత్య ఫలంగా బాబు పుట్టాడు. పొలంపనులు చాకచక్యంగా చేసి అభివృద్ధి చేసిన రాజా పట్నం బయలు దేరాడు– బ్యాంకు వారిచ్చిన అప్పు మొత్తం తీసుకొచ్చి ట్రాక్టరు వ్యవసాయం ప్రారంభించాలని, అప్పు తీసుకున్నాడు. కాని గూండాలతన్ని తన్ని డబ్బు లాక్కుపోయారు. పొదలమాటున స్పృహ లేకుండా పడి వున్న రాజాని అరుణ కుక్క టైగర్ పసిగట్టింది. రాజా తిరిగి జ్ఞాపక శక్తి కోల్పోయాడు. తను కట్టుకున్న భార్యని పసిబాబుని అన్నీ మరిచాడు. మరుగున పడిన అరుణ, వారి ప్రేమ జ్ఞాపకం వచ్చింది. తిరిగి అరుణతో ఇల్లు చేరి జమీందారుగారి వ్యాపారం చేపట్టి చక్కదిద్దటం ప్రారంభించాడు.

భర్త ఎన్నాళ్ళకీ తిరిగి రాకపోయేసరికి అతన్ని వెతుక్కుంటూ పట్నం వచ్చిన రాణి విధివశాత్తూ అరుణ ఆదరణకు పాత్రురాలు అవుతుంది. 'నీ భర్తను నీ కెలాగైనా చేరుస్తానని, వాగ్దానం చేస్తుంది. అరుణ ప్రేమిస్తున్నది తన రాజానేనని గ్రహించిన రాణీ ఏం చేస్తుంది? రాణీ భర్త తన అశోక్ అని అరుణ కెలా తెలుస్తుంది? ఈ చిక్కుముడి పవిత్రబంధంగా ఎలా మారుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెండి తెరమీదే చూడాలి.

పాట నెం. 1

రచన : ఆరుద్ర

పాడినవారు : ఘంటసాల

గాంధి పుట్టిన దేశమా యిది
నెహ్రూ కోరిన సంఘమా యిది
సామ్యవాదం రామరాజ్యం
సంభవించే కాలమా ॥గాంధి॥

సస్యశ్యామల దేశం అయినా నిత్యం క్షామం
ఉప్పొంగే నదుల జీవజలాలు ఉప్పు సముద్రం పాలు
యువకుల శక్తికి భవితవ్యానికి యిక్కడ తిలోదకాలు
ఉన్నది మనకూ ఓటు – బ్రతుకు తెరువుకే లోటు ॥గాంధి॥

సమ్మె ఘెరావు దొమ్మీ బస్సులదహనం లూటీ
శాంతి సహనం సమధర్మంపై విరిగెను గూండా లాఠీ
అధికారంకై పెనుగులాటలో అన్నాదమ్ముల పోటీ
హెచ్చెను హింసాద్వేషం ఏమవుతుందీ దేశం ॥గాంధి॥

వ్యాపారాలకు పర్మిట్ వ్యవహారాలకు లైసెన్సు
అర్హతలేనీ ఉద్యోగాలు లంచం యిస్తే ఓయస్
సిఫార్సు లేనిదే స్మశానమందు దొరకదు రవంత చోటు
పేరుకు ప్రజలది రాజ్యం పెత్తందార్లకే భోజ్యం ॥గాంధి॥

పాట నెం. 2

రచన : కొసరాజు

పాడినవారు : సుశీల – స్వర్ణలత

ఘల ఘల ఘల ఘల గజ్జెల బండి
గణ గణ గణ గణ గంటల బండి
పల్లెటూరి యీ పడుచుల బండి
సవాలు చేస్తూ పోతుంది – అహ
జోరు జోరుగ పోతుంది ॥ఘల॥

బుర్రి పిట్టవలె సైకిలు మీద
తుర్రన పోయెర సోగ్గాడు
అహ పట్నం పోయెర సోగ్గాడు
డాబుకు పోయి జేబు దులుపుకొని
దేబె మొకముతో వస్తాడు – అహ వస్తాడు
ప్రజలకు పుష్టిగ తిండి పెట్టుటకు
కష్టించును ఆ కుర్రోడు
అతడె నిజమగు రైతు బిడ్డడు
అడుగో – అడుగో – అటు చూడు ॥ఘల॥

కడుపు కట్టుకొని పాలూ–పెరుగూ అమ్మబోతదీ అచ్చమ్మా
డబ్బు కాశపడి దొడ్లో కూరలు టౌనుకే సదీ బుచ్చమ్మా
పాడీ పంటా పట్నంపాలు–పచ్చడి మెతుకులు మనపాలు
పల్లెటూళ్ళ కథ యింతేను – ఎన్నాళ్ళీలాగ జరిగేను ॥ఘల॥

పాట నెం. 3

రచన : పాడినవారు :

ఆరుద్ర సుశీల – ఘంటసాల

ఫిప్టీ – ఫిప్టీ
సగం సగం – నిజం నిజం
నీవో సగం నేనో సగం
సగాలు రెండూ ఒకటైపోతే
జగానికే ఒక నిండుదనం ॥నిజం॥

నీవే నాదం – నేనే గీతం
నీ నా కలయిక సంగీతం
నీవే నింగి–నేనే నేల
నిండు విలీనమే ఈ భువనం
నీవే కుసుమం – నీవే భ్రమరం
పువ్వూ తుమ్మెద ఒకటైపోతే
జగానికే ఒక కమ్మదనం ॥నిజం॥

రాధ సగం - మాధవుడు సగం
రాసవిహారమే ప్రణయమయం
గౌరి సగం - శివుడు సగం
అర్ధనారీశ్వరమే అఖిల జగం
అవినా భావం - అమృతరావం
అభేద రూపం స్థిరమై పోతే
జగానికే ఒక అమర పథం ॥నిజం॥

పాట నెం. 4

రచన : ఆరుద్ర

పాడిన వారు : సుశీల బృందం

అట్లతద్దోయ్ - ఆరట్లోయ్
ముద్ద పప్పోయ్ - మూడట్లోయ్
ఆటలనోము - అట్లతద్ది
ఆడపిల్లలు నోచే తద్ది
వేడుక మీరగ కోరిక తీరగ
ఓ చెలియా నోచవే జీవితమే పూచునే ॥ఆటల॥

చందమామకన్న చాల అందమైన మొగుడు
సన్నజాజి పొదలకన్న చక్కనైన యిల్లు
ఈ బంగారు బొమ్మకు కావాలే - బావయ్య నేడే రావాలే
పన్నీరు జల్లేటి పబ్బాల కోసం
నోచినచో ఓ చెలీ
నీ మొగుడే జాబిలీ ॥ఆటల॥

గోరింటాకు పెట్టుకుంటే చేయి పండెనమ్మా
చేయి పండితే చేపట్టే వాడొస్తాడే
తమలపాకు వేసుకుంటే నోరు పండెనమ్మా
నోరు పండితే పండంటి మొగుడొస్తాడే
నీ కన్నెవలపే పండాలి - ఆ పైన నీ ఒడి నిండాలి
నీ ఆశ ఆకాశమే తాకిరాగ

ఊయలపై ఊగవే
కోయిలవై కూయవే ॥ఆటల॥

పాట నెం. 5

రచన :
కొసరాజు

పాడినవారు :
పిఠాపురం, స్వర్ణలత

తంత్రాల బావయ్యా రావయ్యా
నీ-మంత్రాలకు రాలవయ్య చింతకాయలు
తాయత్తా - రక్షరేఖా
విభూదా - చెట్టువేరా
మాయదారి చుప్పనాతి మరదలు పిల్లా
నీ- ఎగతాళి చాలించు టక్కరిపిల్లా
నంగనాచీ - బుంగమూతీ
చిట్టెలుకా - చుంచెలుకా
తాయత్తు కట్టావు - తందనాలు తొక్కావు
అమ్మాయి కోసం ఊరంతా ఊరేగావు
ఛీ అంటే పడ్డావు - చీవాట్లు తిన్నావు
తబ్బిబ్బై దెబ్బతినీ - తోక ముడుచుకొచ్చావు
చిట్టి బావా - పొట్టి బావా
పాలకోవా - తింటావా
అత్త కూతురా మేనత్త కూతురా
తప్పొప్పుకున్నాను - దాసోహం అన్నాను
నీవే కాదంటేనూ - దోవే బందంటేనూ
నీ దొడ్లో నీళ్ళులేని బావిలోన పడతాను
అయ్యయ్యో వద్దొద్దు - అంత మాట అనవద్దు
నీవంటే నాకూ ఆహాహా చచ్చే ముద్దు
వయ్యారి నెరజాణా - నీ మాట నిజమేనా
నీ మీద నా ఒట్టు ఒక్కసారి చేయిపట్టు
చక్కనోడా - టక్కరోడా
ముద్ద బంతీ - చేమంతీ

పాట నెం. 6

రచన : ఆరుద్ర

పాడినవారు : సుశీల, ఘంటసాల

పచ్చబొట్టు చెరిగిపోదులే నా రాజా
పడుచు జంట చెదిరిపోదులే నా రాజా
పచ్చబొట్టు చెరిగిపోదులే నా రాణీ
పడుచు జంట చెదిరిపోదులే నా రాణీ ॥పచ్చ॥

పండిన చేలు పసుపు పచ్చ — నా
నిండు మమతలు మెండు సొగసులు లేతపచ్చ
నీ మెడలో పతకం చిలకపచ్చ — మన
మేలిమి గురుతీ వలపుల పచ్చ ॥పచ్చ॥

కలసిన కలయిక తలవని తలపు
నీ చెలిమి విలువచే చేతి చలువచే చిగిర్చె నా మనసు
తిరిగెను బ్రతుకే కొత్త మలుపు — ఇది
తీయని వాడని మన తొలి వలపు ॥పచ్చ॥

నూరేళ్ళ వెలుగు నుదుటి బొట్టు అది
నోచిన నోములు పూచిన రోజున పెళ్ళిబొట్టు
కట్టేను నీ చేయి తాళిబొట్టు అది
కలకాల కాంతుల కలిమిచెట్టు ॥పచ్చ॥

పాట నెం. 7

రచన : ఆరుద్ర

పాడినవారు : సుశీల

చిన్నారి నవ్వులే సిరిమల్లె పువ్వులు
అల్లారు ముద్దులే కోటి వరాలు
చిగురించి విరబూసే చెట్టే చెట్టు
చిట్టిపాప నడయాడే ఇల్లే ఇల్లు
ఆడినదే ఆట తను పాడినదే పాట
అది చూచి మైమరచే తల్లే కద తల్లీ ॥చిన్నారి॥

బాలపాప పలుకులే పంచదార చిలకలు
చందమామ కన్న మా చంటి బాబు మిన్న
చల్లనివి చక్కనివి పసిపిల్లల కళ్ళు
ఆ కళ్ళే కమలాలు అవి దేవుని గుళ్ళు ॥చిన్నారి॥

ఎనలేని స్వప్నాలు నోచెను తల్లి
కనులారా కనగానే మురియును తండ్రి
కన్నవారి ఫలము–కనులున్నవారి ధనము
వెలగాలి మా బాబు వెయ్యేళ్ళ దీపం ॥చిన్నారి॥

పాట నెం. 8

రచన : ఆరుద్ర

పాడినవారు : సుశీల

పచ్చబొట్టు చెరిగిపోదులే నా రాజా
పడుచు జంట చెదరిపోదులే నా రాజా

పండిన చేలు పసుపు పచ్చ – నా
నిండు మమతలు మెండు సొగసులు లేతపచ్చ
మెడలో పతకం చిలకపచ్చ–మన
మేలిమి గురుతీ వలపుల పచ్చ

నూరేళ్ళ వెలుగు నుదుటి బొట్టు – అది
నోచిన నోములు పూచిన రోజున పెళ్ళిబొట్టు
కట్టేను నీ చేయి తాళిబొట్టు – అది
కలకాల కాంతుల కలిమి చెట్టు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు విజయవాడ-4.

టెక్నీషియన్స్

మాటలు	:	ఆరుద్ర
పాటలు	:	ఆరుద్ర కొసరాజు
సంగీతం	:	ఎస్. రాజేశ్వరరావు
నేపథ్య గాయకులు	:	సుశీల, ఘంటసాల, పిఠాపురం. స్వర్ణలత
శబ్దగ్రహణం; మాటలు	;	పి. శివరావు
పాటలు	:	మోహన సుందరం పి. వి. కోటేశ్వరరావు
రీ- రికార్డింగ్	:	పి. వి కోటేశ్వరరావు (జెమినీ)
కళ	:	ఎస్. కృష్ణారావు
నృత్యం	:	తంగప్ప, సుందరం
ఎడిటింగ్	:	సత్యం
ప్రొసెసింగ్	:	ఎ. ఎమ్. విజయరాఘవన్ (విజయా లాబొరేటరీ)
స్టూడియో	:	విజయా, వాహినీ, ప్రసాద్
సహకార దర్శకుడు	:	ఆర్. శ్రీనివాసరావు
ఛాయాగ్రహణ దర్శకుడు	:	కె. ఎస్. రామకృష్ణారావు

సహనిర్మాత :

టి. వి. యస్. శాస్త్రి

దర్శకుడు : | నిర్మాత :

వి. మధుసూదనరావు | టి. గోవిందరాజన్



అశోక్ మూవీస్

పవిత్రబంధం

దర్శకుడు: వి. మధుసూదనరావు నిర్మాత: టి. గోవిందరాజన్

రచన: ఆరుద్ర సంగీతం: రాజేశ్వరరావు ఫొటోగ్రఫీ: కె. ఎస్. రామకృష్ణరావు

నవయుగ